మహబూబ్‌నగర్ విద్యానిధికి విరాళం

కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న టీఎన్‌జీవో నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 9: మహబూబ్‌నగర్ విద్యానిధికి టీఎన్‌జీవో సంఘం సభ్యులు విరాళం ప్రకటించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయేందిర బోయికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో రూ.10,69,303ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పైసా పేద విద్యార్థుల ఉన్నతికి ఉప యోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం టీఎన్‌జీవో 2025 డైరీని కలెక్టర్, ఎమ్మెల్యే చేతుమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరా శ్రీధర్, టీఎన్‌జీవో అధ్యక్ష కార్యదర్శులు రాజీవ్‌రెడ్డి, చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.వందకోట్లతో జడ్చర్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- రూ.7.50కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 9: జడ్చర్ల పట్టణ సమగ్రాభివృద్ధికి ఏడాదిలోపు రూ.వందకోట్ల నిధులను తీసు కొచ్చి పార్టీలకతీతంగా మున్సిపాలిటీలోని అన్నివార్డులను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి తెలిపారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలి టీలోని పలు వార్డుల్లో రూ.7.50కోట్ల నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయాలు చేయడం కంటే తాను సమస్యల పరిష్కారానికి, సమగ్రాభివృద్ధికే ప్రాధాన్యతనిస్తానన్నారు. టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో ప్రస్తుతం చేపడు తున్న పనుల్లో ఎక్కువ నిధులను బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 3వ వార్డుకు రూ.1.44కోట్లు కేటాయించడం ఇందుకు నిదర్శనమన్నారు. అదే విధంగా పట్టణ రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా రూ.14కోట్లతో స్టామ్‌వాటర్ డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ మరో 15రోజుల్లో పూర్తవుతుందన్నారు. అనంతరం జడ్చర్ల మండంలోని లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు 24వ వార్డులో డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించాలని వార్డు బీఆర్‌ఎస్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ఎమ్మెల్యేకు విన్నవించారు. 24వ వార్డులో సీసీలు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, కౌన్సిలర్లు , మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

తీలేరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్, ఏప్రిల్ 9: యాసంగిలో రైతులు పండించిన చివరి వడ్లగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మడలంలోని లాల్ కోట చౌరస్తా, తీలేరు సింగల్ విండో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతులకు బోనస్ తోపాటు వడ్లు కొనుగోలు చేసిన డబ్బులు వారంలోపే రైతుల ఖాతాల్లో జమచేస్తుందన్నారు.

ధన్వాడ మండలంలోని గున్ముక్ల, ఏంనోనిపల్లిలో సన్నబియ్యం పంపిణీ క్యాక్రమాన్ని ప్రారంభించారు. ఏంనోనిపల్లీలో బోయ మణెమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఆరగించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడి పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలంగా M/s SUDEEPAA Chits Pvt. Ltd., కస్టమర్లకు తెలియజేయునది ఏమనగా, మా యొక్క చిట్ ఫండ్ కంపెనీ శాఖలు, మహబూబ్‌నగర్, నారాయణపేట మరియు వనపర్తిలో గల కస్టమర్లకు చిట్ డబ్బులు బకాయిలు ఉన్నవి మరియు కంపెనీకి రావలసిన రికవరి డబ్బులు వసూలు చేసి కస్టమర్లకు చెల్లించుటకు చట్టపరమైన అనుమతులు తీసుకొని (Registrar of Chits Telangana / IG. Stamps & Registration) మా కంపెనీ న్యాయవాది శ్రీ. వాడ్యాల శ్రీనివాస్‌రెడ్డిగారి ద్వారా. Asbitration Cases సంబంధిత Dy. Registrar of Chits గారి నుండి ఉత్తర్వులు తీసుకొని, రికవరీ చేసి కస్టమర్లకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించుటకు సిద్ధముగా ఉన్నాము. కావున కస్టమర్లు అందరూ సహకరించవలసిందిగా ప్రార్థన.

ఇట్లు
M/s SUDEEPAA Chits Pvt. Ltd.,
Mahabubnagar

హామీలడిగితే అరెస్టులా?

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో యూనివర్సిటీల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మనెంట్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరినీ రెగ్యూలరైజ్ చేయాలని పీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ నాయకుల పిలుపు మేరకు బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమం, మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.

ఈ సందర్భంగా పీయూటీ నాయకులు మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరు తున్న అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేసి ముషీరాబాద్, చిక్కడ్‌పల్లి, నాంపల్లి తదితర పోలీస్‌స్టేషన్లకు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్టు చేసిన అధ్యాపకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో పీయూ అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MALAK VIJAYALAXMI W/o M.NARSIMULU, R/o H.No. 1-9-29, Sanjay nagar, Maha bubnagar Town & District, T.S., my old name is MALKOLE VIJAYALAXMI, I have changed my name as MALAK VIJAYALAXMI.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

దేశ భవిష్యత్తు యువత కీలకం

- విద్యా వ్యవస్థలో మార్పులు అవసరం
- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి
- విజయవంతంగా జాతీయ సదస్సు

విద్యార్థులు రాసిన సావనీర్‌ను విడుదల చేస్తున్న చైర్మన్ బాలకిష్టారెడ్డి, వీసీ శ్రీనివాస్

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 9: దేశ భవిష్యత్తుకు యువత కీలకమని, కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పు అవసరం ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. జడ్చర్లలోని డాక్టర్ బీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం '' వాణిజ్యం, కృత్రిమ మేధా సదస్సు పాత్ర, సవాళ్లు అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలో వచ్చిన పారిశ్రామిక విప్లవంతో ప్రపంచంలో అభివృద్ధి చెంది, 21 శతాబ్దంలో వచ్చిన సాంకేతిక విప్లవంతో విప్లవాత్మకమైన మార్పులు సంభవించి భారతదేశం ప్రపంచంలోనే కీలకపాత్ర పోషించనుందని చెప్పారు. 2030 నాటికి భారతదేశంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించే స్థాయికి చేరుతుందన్నారు. ఆరోగ్యం, విద్యా, సాంకేతిక విధానాలపై ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భావిస్తుందన్నారు. విద్యావ్యవస్థలో 2025-26 విద్యాసంవత్సరంలో సమూల మైన మార్పులు చేస్తున్నామని, పుస్తకాలతోనే జ్ఞానం వస్తుందని, ఫేస్‌బుక్, వాట్సప్‌లతో ఎలాంటి ఉపయోగంలేదని చెప్పారు. అంతకు ముందు పాలమూర్ యూనివర్సిటీ వీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యార్థులకు సిలబస్‌లో మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. సమాజానికి ఉపయోగపడేలా విద్యా వ్యవస్థను రూపొందించి అమలు చేస్తామన్నారు. అంకుర పరిశ్రమల ఏర్పాటు-నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ తరగతులు, సదస్సులు విద్యార్థులకు ఉప యోగపడుతాయన్నారు. పోటీ ప్రపంచంలో మేధా విని యోగంలో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి సదస్సులు ఎంతో ఉపయోగపడ్తాయన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, పలువురు అధ్యాపకులు మాట్లాడారు. వాణిజ్యశాస్త్ర విభాగం సదస్సునుద్దేశించి వివరించారు. సదస్సుకు దేశవ్యాప్తంగా 130మంది పరిశోధన పత్రాల దరఖాస్తు లొచ్చాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాసిన పత్రాలను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు నృత్యప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రధాన పక్ష యలమంచిలి రామకృష్ణ, రాజ్‌కుమార్, నాగలక్ష్మి, శ్రీనివాసులు, సులేమాన్, శంకర్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, రాఘవేంద్రారెడ్డి, సతీశ్‌రెడ్డి, సదాశివయ్య, వేణు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు పోరాటం చేయాలి: ఎంపీ

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 9: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు పోరాటం చేయాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడిగా సత్య యాదవ్ బాధ్యతల స్వీకరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అమ్మడాన్ని అడ్డుకుంటామన్నారు. సొంత ఆస్తులను పెంచుకొని ప్రభుత్వ ఆస్తులను తరిగిస్తున్నారని తెలిపారు. పథకాల అమలుకు భూములను అమ్మడం ఏమాత్రం సరికాదన్నారు. అనంతరం ఎంపీపాటు నూతన జిల్లా అధ్యక్షుడిని కార్యకర్తలు గజమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, రతంగపాండు రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, జిల్లా, వివిధ మండలాల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బార్లకు మొదటి దరఖాస్తు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9: మున్సిపాలిటీలో బార్‌ల నిర్వహణకు ప్రభుత్వం తరపున నోటిఫికేషన్ విడుదల చేయగా.. బుధవారం అచ్చుగట్ల బాలరాజు మొదటి దరఖాస్తును కలెక్టరేట్‌లోని అసిస్టెంట్ ప్రొహిబిషన్ అధికారి విజయ్‌భాస్కర్‌కు దరఖాస్తును అందజేశారు. ఈనెల 26వ తేదీన సాయంత్రం 5గంటల వరకు బార్లకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. బార్‌కు రూ.42ల క్షల టాక్స్‌ను చెల్లించాలని పేర్కొన్నారు.

మూల్యాంకన పారితోషికం పెంచాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 9: పదో తరగతి మూల్యాంకన విధుల్లో ప్రత్యేక సహాయకులుగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్జీటీలకు రూ.150ల నుంచి రూ.వెయ్యికి పెంచాలని పీఆర్టీటీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌బాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్జేడీ విజయలక్ష్మిని కలిసి ఉపాధ్యాయ సమస్యలు నివేదించారు. అలాగే పీఆర్టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు.

ఆర్థికాభివృద్ధిపై అవగాహన

మూసాపేట, ఏప్రిల్ 9: మండలంలోని వేములలో బుధవారం ఎస్ఐఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థికాభివృద్ధిపై అవగాహన కల్పించారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాలతో వేములలో బ్యాంకు సేవలు, రుణాలు, చెల్లింపులు, వడ్డీ, ప్రభుత్వం నుంచి వస్తున్న రుణాలు, వాటితో ప్రయోజనాలు తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనంత జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్థిక అక్షరాస్యత నిపుణులు శశికళారెడ్డి, శివుడు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ నాగమణి, కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

గండీడ్, ఏప్రిల్ 9: విద్యుత్ షార్టుస ర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని చిన్నావార్వల్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బింగి బాలమ్మకు చెందిన ఇంట్లో బుధవారం ఉదయం 11 గంటలకు షార్టుస ర్క్యూట్ తో టీవీ, బియ్యం, జొన్నలు, కూతురు పెళ్లికి తెచ్చుకున్న రూ.లక్ష నగదు కాలి బూడిదైనట్లు తెలిపారు. బింగి బాలమ్మకు ఇద్దరు కొడుకులు. ఇంట్లో మొత్తం 11మంది ఉండేవారు. షార్టుస ర్క్యూట్ సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని కోరారు.

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

బాలానగర్, ఏప్రిల్ 9: బాలానగర్ రైల్వైస్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం రైలు ఢీకొని ఓ వృద్ధురాలు మృతిచెందింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వర్ కథనం ప్రకారం.. మండలంలోని పెద్దాయపల్లికి చెందిన బోట్కు మైసమ్మ (60) ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో పట్టాలు దాటుతుండగా రాయిచూరు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. స్టేషన్ మాస్టర్ నర్సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. మైసమ్మ భర్త బాలయ్య కూడా గతంలో రైలు ఢీకొని మృతిచెందాడు.

తెలంగాణలో లాక్రోస్ క్రీడకు ప్రాధాన్యం

- ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 9: ఏంజిల్స్‌లో 2028న నిర్వహించే ఒలింపిక్స్ క్రీడా పోటీల్లో కొత్తగా లాక్రోస్ గేమ్‌ను చేరుస్తున్నారని.. ఇందుకు తెలంగాణలో లాక్రోస్ క్రీడకు ప్రాధాన్యం కల్పించి క్రీడాకారులను తయారు చేస్తామని రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో లాక్రోస్ క్రీడా రాష్ట్ర సంఘం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే ఢిల్లీలోని ఆగ్రాలో నేషనల్స్ లాక్రోస్ గేమ్స్‌ను నిర్వహిస్తున్నారని, ఆసక్తిగల క్రీడాకారులు ప్రాక్టిస్ కోసం గచ్చిబౌలిలోని మైదానాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. ఒలింపిక్‌లో లాక్రోస్ క్రీడ గుర్తింపు పొందాలని లాక్రోస్ రాష్ట్ర సంఘం నాయకులకు సూచించారు. అనంతరం లాక్రోస్ సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో లాక్రోస్ ఇండియా టీం కెప్టెన్ అనుదీప్‌రెడ్డి, అకాడమీ అధ్యక్షుడు భాను చందర్, ప్రధాన కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లాక్రోస్ క్రీడాకారులతో జితేందర్‌రెడ్డి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

దేవరకద్ర, ఏప్రిల్ 9: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం మండలంలోని మీనుగానిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రభుత్వ యూనిట్ కాస్ట్‌లో నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని గృహనిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో మొత్తం 82 ఇండ్లు మంజూరు చేయగా.. వాటిలో 5 బేస్‌మెంట్, 14 మార్కింగ్ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో బేస్‌మెంట్ వరకు ఎంత ఖర్చు వచ్చిందని అడిగారు. ఇసుక ఎక్కడి నుంచి వస్తుందని అడిగితే గ్రామ సమీపంలో వాగు నుంచి వస్తుందని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందజేస్తున్నారా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు ఉన్నారు.

బేస్‌మెంట్‌నుపరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

బావోజీ జాతరకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్
- నోడల్ అధికారిగా సంచిత్‌గంగ్వార్

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 9: కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ఈనెల 11నుంచి14వరకు నిర్వహించే గురు లోక్ మాసంద్ ప్రభు (బావోజీ)ఉత్సవాలకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం ఆలయ ఆవరణలో సంబంధించిన శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్నిశాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు ముఖ్యంగా వీఐపీ మేనేజ్‌మెంట్ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఎస్పీ యోగేశ్‌గౌతమ్ మాట్లాడుతూ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు చెలిపారు. ముఖ్యంగా జాతరలో దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాట్లు చేస్తామన్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల)/దేవరకద్ర, ఏప్రిల్ 9: వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. అడ్డాకుల మండలంలోని గుడిబండ, శాఖాపూర్, మూసాపేట మండలంలో పలు గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుల నుంచి ధాన్యం సేకరించే సమయంలోనే వారి పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు చేసిన 48గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని చెప్పారు. ఏ గ్రేడ్ రకం సన్న వడ్లకు రూ.2,320తోపాటు బోనస్ రూ.500 కలిపి ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే దేవరకద్ర మండలంలోని చౌదర్‌పల్లి, హజిల్లా పూర్, లక్ష్మిపల్లిలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీలు నాగార్జున రెడ్డి, బగ్గి కృష్ణయ్య, దేవరకద్ర తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ కథలయ్య, ఏవో రాజేంద్ర ఆగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

జానంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

రాబోయే రోజుల్లో పాఠ్యాంశంగా వ్యాయామ విద్య

- పీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నిరంజన్

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 9: రాబోయే రోజుల్లో పాఠశాలల్లో వ్యాయామ విద్య పాఠ్యాంశంగా రాబోతుందని తెలంగాణ పీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నిరంజన్ అన్నారు. బుధవారం జడ్చర్లలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నూతన విద్యా విధానంలో భాగంగా వ్యాయామ విద్య పాఠ్యాంశంగా రావడానికి దేశంలోని కేవలం 7రాష్ట్రాలు మాత్రమే తమ సమ్మతిని తెలియజేయాల్సి ఉందని, మిగతా రాష్ట్రాలు అంగీకరించినట్లు చెప్పారు. వ్యాయామ విద్య పాఠ్యాంశంగా వస్తే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దే ప్రక్రియ మొదలవుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో అర్హత కలిగి పదోన్నతి పొందని వ్యాయామ ఉపాధ్యాయులకు నూతన విద్యా సంవత్సరంలో పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలో తప్పనిసరిగా పీఈటీ ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపాఠశాలకు రూ. 50వేలు క్రీడాని ధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల పదోన్నతి పొందిన వ్యాయామ ఉపాధ్యాయులకు క్రీడా నిబంధనలున్న డైరీలను అందజేసి సన్మానించారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడిని స్థానిక పీఈటీలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, మొగులాల్, పీఈటీలు మొయిన్, రవికుమార్, శ్రీనివాసులు, విజయ్, సందీప్, వెంకటమ్మ, జ్యోతి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న పీఈటీలు

ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు

ఎస్పీకి చెక్కును అందజేస్తున్న ఈద్గానిపల్లి గ్రామస్తులు

బాలానగర్ (రాజాపూల్), ఏప్రిల్ 9: పట్టణ.. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల కాపాండేందుకు ప్రజల సహకారం పోలీసులకు అవసరమని ఎస్పీ జానకి అన్నారు. బుధవారం రాజాపూల్ మండలం ఈద్గానిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు రూ.4లక్షల చెక్కును ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు పోలీసులు రేయింభవళ్లు శ్రమిస్తారని, గ్రామాల్లో దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఈద్గానిపల్లి గ్రామస్తులు రూ.4ల క్షలు విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, ఎస్సై శివానందం, గ్రామస్తులు పంచాక్షరి, నరేందర్‌రెడ్డి, బాల గౌడ్, శ్రీనివా